www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 27 మార్చి 2023
5
చిత్తూరు

ధర్మరథాల స్థానంలో విద్యుత్ బస్సులు

ప్రజాశక్తి -తిరుమల: శ్రీవారి ధర్మరథాల (ఉచిత బస్సులు) స్థానంలో విద్యుత్ బస్సులు నడిపేందుకు 10 బస్సులు విరాళంగా ఇవ్వనున్నట్లు మెగా కంపెనీ అధినేత తెలిపారు. ఒలెక్ట్రా కంపెనీ తయారుచేసిన సుమారు రూ.15 కోట్ల విలువైన 10 బస్సులు ఆదివారం తిరుమలకు చేరుకున్నాయి. సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం టీటీడీకి అందించనున్నట్లు మెగా, ఒలెక్ట్రా కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లు పివి కృష్ణారెడ్డి, కెవి ప్రదీప్ పేర్కొన్నారు.

రైతు చేయూతే లక్ష్యంగా డిసిసిబి

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్‌పర్సన్ రెడ్డమ్మ

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రైతులకు ఆర్థిక చేయూతను అందించే లక్ష్యంలో ది చిత్తూరు జిల్లా సహకార బ్యాంకు ముందుకు సాగుతోంది. తక్కువ వడ్డీలకు రైతు రుణాలు అందించడంతో పాటు స్వయం సహాయ సంఘాలకు కూడా రుణాలు అందించడం జరుగుతోంది. క్రాపు, మార్టుగేజ్ రుణాలు అందించడం జరుగుతోందని రాష్ట్రంలోనే ది చిత్తూరు జిల్లా సహకార బ్యాంకు ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని ఇతర జిల్లాల కంటే అన్ని విషయాల్లో చిత్తూరు సహకార బ్యాంకు ముందజలో రైతులకు సేవలు అందిస్తోందని జిల్లా సహకర కేంద్రబ్యాంకు ఛైర్‌పర్సన్ రెడ్డమ్మ తెలిపారు.

ప్రజాశక్తి: సహకార కేంద్రబ్యాంకు ద్వారా రుణాలు పొందేందుకు అర్హత ఏమిటి?

ఛైర్‌పర్సన్: జిల్లాలోని సహకర కేంద్ర బ్యాంకు పరిధిలోని అన్ని శాఖల్లోనూ రైతులు రుణాలు పొందే అవకాశముంది. అలాగే సాధారణ వ్యక్తులు బంగారు ఆభరణాలు, ఆస్తి, ఇల్లు తాకట్టు పెట్టి బ్యాంకు నిబంధనల మేరకు రుణాలు పొందవచ్చు.

ప్రజాశక్తి: సహకార బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలకు వడ్డీ ఎంత ఉంటుంది?

ఛైర్‌పర్సన్: జిల్లాలోని మున్సిపాలిటీలలో బ్రాంచ్‌స్‌లో లోన్సు తీసుకోవచ్చు. లోను పరిమితి రూ.3లక్షలు, గరిష్టలోను పరిమితి రూ.15లక్షల వరకు తీసుకోవచ్చు. 13శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఈఎంఐ ద్వారా 72 మాసాల్లో తిరిగీ చెల్లించాలి. ఇది స్టేట్ మార్ట్‌గేజ్ రుణం, రూరల్ హెూస్ మార్ట్‌గేజ్ రుణం క్రింద రూ.3లక్షల నుంచి రూ.10లక్షల వరకు రుణం తీసుకొవచ్చు దీనికి కూడా 13 శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.

ప్రజాశక్తి: పర్సనల్ లోన్సు తీసుకొనే అవకాశముందా?

ఛైర్‌పర్సన్: ట్రేడర్స్ లోను వ్యాపార అవసరాల కోసం రూ.50వేల నుండీ రూ.3లక్షల వరకు రుణం పొందవచ్చు. 12శాతం వడ్డీతో తిరిగీ చెల్లించాల్సి ఉంటుంది. 36నెలలతో చెల్లించాలి. పర్సనల్ లోన్సు అంటే ప్రభుత్వ ఉద్యోగులు జిల్లాలోని అన్ని బ్రాంచ్‌ల్లోనూ రుణాలు తీసుకొవచ్చు. గరిష్టంగా రూ.3లక్షల వరకు రుణం పొందవచ్చు. 13 శాతం వడ్డీతో 36 నెలల్లో చెల్లించాలి.

ప్రజాశక్తి: సహకార బ్యాంకు ఏర్పాటు ముఖ్యఉద్ధేశం ఏమిటి?

ఛైర్‌పర్సన్: సహకార కేంద్ర బ్యాంకు ఏర్పాటు ముఖ్యఉద్ధేశం ప్రధానంగా రైతులకు రుణాలు అందించి ఆర్థికంగా ఆదుకోవడం కోసం ఏర్పాటు చేయబడ్డాయి. ఈ మేరకు రైతులు పంటలు వేసేందుకు సన్నర్థం అవుతున్న సమయంలో సహకర బ్యాంకు ద్వారా రుణం పొంది వాయిదాల పద్ధతిలో తిరిగీ చెల్లించి బ్యాంకు అభివృద్ధి తొడ్పడాల్సి ఉంటుంది.

ప్రజాశక్తి: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు బ్రాంచీలున్నాయి?

ఛైర్‌పర్సన్: ఉమ్మడి జిల్లా చిత్తూరు పిఏసిఎస్ 43, తిరుపతి 19, అన్నమయ్య 14 బ్రాంచీలున్నాయి. జిల్లాలోని సహకార శాఖల ద్వారా ఆయా పరిధిలోని రైతులు, ఇతరులకు బుణాలు అందించడం జరుగుతోంది. వ్యాపార పరంగా చూస్తే చిత్తూరు 1115.53కోట్లు, తిరుపతి 606.65 కోట్లు, అన్నమయ్య 431.45 కోట్లు మంజూరు చేయడం జరిగింది.

భయపెడితే నాణ్యమైన విద్య వస్తుందా..!

యుటిఎఫ్ 47వ జిల్లా కౌన్సిల్ సమావేశంలో కొమ్మోజీ శ్రీనివాసరావు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్వేచ్ఛయుత వాతావరణంలో విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులని భయభ్రాంతులకు గురిచేయటం వలన విద్యార్థులకు ఎలా నాణ్యమైన విద్య వస్తుందో ప్రభుత్వం చెప్పాలని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజీ శ్రీనివాసరావు ప్రశ్నించారు. చిత్తూరూ జిల్లా యుటిఎఫ్ 47వ జిల్లా కౌన్సిల్ సమావేశాలు చిత్తూరులోని శాంతా రఘురామన్ కల్యాణ మండపంలో పి.సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజీ శ్రీనివాసరావు విద్యారంగ సంస్కరణల పేరుతో ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయటం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య రాకపోగా చాలామంది విద్యార్థులు పాఠశాలలను వదిలి వెళ్ళిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 12వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు రాష్ట్రంలో ఉన్నాయని దీనిలో విద్యార్థులకు ఎలా నాణ్యమైన విద్య వస్తుంది. ఈ పాఠశాలలు మూసివేతకు గురవుతాయని తెలిపారు. పాఠశాల విద్యా శాఖ అధికారులు పాఠశాలలను విజిట్ చేయటాన్ని యుటిఎఫ్ స్వాగతిస్తుందని, అదే సందర్భంలో ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేయటాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. బోధనేతర కార్యక్రమాలకు ఇచ్చే ప్రాముఖ్యత విద్యార్థులకు బోధన చేయడానికి అవకాశం లేకుండా చేస్తున్నారని విమర్శించారు.

ఉపాధ్యాయుల సంఖ్యను కుదించటం, ఉపాధ్యాయులను భయపెట్టడం ద్వారా విద్యార్థులకు విద్య రాదు అనే అంశాన్ని విద్యాశాఖ అధికారులు గుర్తించాలని కోరారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయులు ఉద్యమం చేస్తుంటే వారిని నిర్భంధించడం, కేసులు పెట్టడం ఎలాంటి ప్రజాస్వామ్యమో చెప్పాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల సంఖ్యను కుదిస్తూ ఇచ్చిన జీవో 117ని ఉపసంహరించకుండా, ప్రభుత్వరంగంలో పాఠశాల వ్యవస్థని కాపాడుకోవడం సాధ్యం కాదని తెలియజేశారు. ప్రాథ మిక పాఠశాల వ్యవస్థని పరిరక్షించుకునే దానికోసం తల్లిదండ్రులతో కలిసి సామాజిక ఉద్యమాన్ని నిర్మించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. హక్కుల కోసం పోరాడుతూనే, బాధ్యతలు విషయాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా నాణ్యమైన విద్య విద్యార్థులకు అందించే దిశగా మన పని ఉండాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు ఎవరు మనోధైర్యాన్ని కోల్పోవద్దని, టెన్షన్లకు గురి కాకుండా ఉండాలని బాధ్యతను మరింత శ్రద్ధతో పనిచేసే వైపు మనో నిబ్బరంతో ఉండాలని కోరారు. యూటీఎఫ్ ఉపాధ్యాయుల పక్షాన, ఉద్యమాల పక్షాన ఉంటుందని, నిరంతరం ఉద్యమాల ద్వారానే మన సమస్యలు పరిష్కారం అవుతాయని ఉద్యమాల్లో అందరూ కలిసి రావాలని కోరారు.

మున్సిపల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు డిడిఓ పవర్ సాధించడంలో యూటీఎఫ్ చిత్తశుద్ధితో వ్యవహరించిందని తెలిపారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాల్సిందేనని సిపిఎస్‌కి ప్రత్యామ్నాయంగా జిపిఎస్‌ను తీసుకొచ్చే విధానాన్ని అంగీకరించమని తెలిపారు. ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఇవ్వాల్సినటువంటి 3వేల కోట్లు బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

అంతకుముందు యుటిఎఫ్ పతాకాన్ని యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాధాకష్ణ, గౌరవాధ్యక్షులు సోమశేఖర్ నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకత్వం మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధ్యాయ హక్కులపై దాడి చేస్తున్నాయని, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నాయని, వీటిని ఎదుర్కొనే దానికోసం ఉపాధ్యాయులు అందరూ పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జివి.రమణ మాట్లాడుతూ ఈజిల్లాలో ఉపాధ్యాయుల మనోధైర్యాన్ని నిలబెట్టే దాని కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కషి చేశామని, భవిష్యత్తులో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, విద్యారంగ సంకేమం కోసం కషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పి.బాబురెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు టి. రఘుపతి రెడ్డి, ఎస్ఎస్.నాయుడు, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, చిత్తూరు జిల్లా సహాధ్యక్షులు మునిరత్నం, రెహాన బేగం, కోశాధికారి ప్రసన్నకుమార్, సిఐటియు నాయకులు చైతన్య, గంగరాజు, జెవివి నాయకులు శివప్రసాద్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు కె.శేఖర్, జగన్మోహన్ రెడ్డి, కష్ణమూర్తి, రెడ్డెప్ప నాయుడు, గాలి సురేష్, దక్షిణామూర్తి, లక్ష్మీపతి, రూప, సరిత ఆడిట్ కమిటీ కన్వీనర్ మణిగండన్, సిపిఎస్ కన్వీనర్ బాషా, సోషల్ మీడియా కన్వీనర్ శశికుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ 47వ జిల్లా కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరావు

యుటిఎఫ్ చిత్తూరు జిల్లా నూతన కమిటీ ఏర్పాటు

అధ్యక్ష కార్యదర్శులుగా సోమశేఖర్‌నాయుడు, జీవి రమణ

యుటిఎఫ్ 47 జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆదివారం స్థానిక శాంతారఘురామ్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, ఎన్నికల పరిశీలకులు యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతి రెడ్డి సమక్షంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఐరాలకు చెందిన సోమశేఖర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి జీవి.రమణ జిల్లా కేంద్రం, గౌరవాధ్యక్షులుగా సుధాకర్‌రెడ్డి, సహాధ్యక్షులుగా మునిరత్నం, రెహానా బేగం కోశాధికారిగా ప్రసన్న కుమార్ కార్యదర్శులుగా కృష్ణమూర్తి, జగన్మోహన్‌రెడ్డి, రెడ్డప్ప నాయుడు, సురేష్, దక్షిణామూర్తి, రూప, ఏకాంబరం, మణిగండన్, ఈశ్వర్ మమేంద్ర రాష్ట్ర కౌన్సిలర్స్‌గా ప్రకాష్ (బైరెడ్డిపల్లి), దీనావతి (ఎస్ఆర్.పురం) బాషా, (పూతలపట్టు), ప్రసాద్ (సోమల) ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా బాబు (గంగవరం) సభ్యులు కుప్పరాజు (నగరి), గణేష్ (జీడి నెల్లూరు), ధనుంజయ రాజు (బంగారు పాళ్యం), సురేష్ కుమార్ (యాదమరి), వంశీకష్ణ (విజయపురం), అకడమిక్ సెల్ కమిటీ సభ్యులుగా వెంకటేశ్వరరెడ్డి యాదవ్ (పెద్దపంజాణి), ప్రచురణల కమిటీ సాధన కుమార్ (ఎస్ఆర్ పురం), సిపిఎస్ కమిటీ కన్వీనర్ శశికుమార్ (బైరెడ్డిపల్లి), సోషల్ మీడియా కన్వీనర్ మోహన్ (బైరెడ్డిపల్లి), సాంస్కతిక కమిటీ కన్వీనర్ పార్థసారథి (పెనుమూరు) రమణ, రవీంద్రబాబు. ఐక్య ఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ రమణ (పెద్దపంజాణి), స్టడీసర్కిల్ బిర్లా నాయుడు (వెదురుకుప్పం), మహిళా కమిటీ సరిత (బంగారు పాళ్యం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

యుటిఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్‌నాయుడు

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవి.రమణ

'ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తున్న మోడీ'

మోడీ తీరును నిరసిస్తూ గాంధీ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన చేపట్టారు. జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కోర్డినేటర్ రాంభూపాల్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ కలికిరి నారాయణ మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశవ్యాప్తంగా నియంతృత్వం పెరిగిపోయిందని అన్నారు. బిజెపి విధానాలను ప్రశ్నించిన రాహుల్‌గాంధీ ఎంపి సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామికం అన్నారు. బిజెపి పాలనలో ప్రశ్నించే గొంతులకు రక్షణ కరువైందన్నారు. మోడీ దేశసంపదను కార్పొరేట్ శక్తులకు పంచిపెడుతుంటే తమ నాయకులు రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వ విధానాలను విమర్శించడం నేరమా అని ప్రశ్నించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీ నాయకులను అణగదొక్కాలని బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తోందని విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు కాంరగెస్ ముందుంటుందని అన్నారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని పునరుద్దరించాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ కోఆర్డినేటర్ బుల్లెట్ రవి, రాష్ట్ర పీసీసీ డెలిగేట్స్ పోటుగారి భాస్కర్, కాణిపాకం పరదేశీ, రావూరి పూర్ణ, పూతలపట్టు విక్టోరియా, పీసీసీ సెక్రటరీ ధనంజయ నాయుడు, సెక్రటరీ గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఓబీసీ అధ్యక్షులు బండి సుబ్బురాయులు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో కొత్త భవనంలోకి జిల్లా కోర్టు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అధునాతన వసతులతో త్వరలోనే జిల్లా కోర్టు నూతన భవన సముదాయాన్ని ప్రారంభిస్తామని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్టుఫోలియో జడ్జి జస్టిస్ మానవేంద్రరాయ్ తెలిపారు. ఆదివారం చిత్తూరులో పర్యటించిన ఆయన కొత్తగా నిర్మిస్తున్న భవన సముదాయాన్ని పరిశీలించారు. అన్ని వసతులతో త్వరలోనే భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. న్యాయవాదులకు అవసరమైన సదుపాయాలను కల్పించాలని తెలిపారు. కోర్టు గదుల్లో చేపట్టాల్సిన మార్పులను సూచించారు. ఈ సందర్భంగా అధికారులు ఆగస్టులోగా నిర్మాణాన్ని పూర్తిచేస్తామని న్యాయమూర్తికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు, రాష్ట్ర బార్‌కాన్సిల్ సభ్యుడు ద్వారకానాథ్ రెడ్డి, చిత్తూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి కరుణకుమార్, న్యాయవాద సంఘం ప్రతినిధులు అశోక్ ఆనంద్ యాదవ్, రవీంద్రనాథ్ రెడ్డి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

నేడు నగరపాలక కార్యాలయంలో 'స్పందన'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరవాసుల సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక ఆవరణలో 27.3.2023న సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు. స్పందనకు హాజరయ్యే వారు మాస్కులు ధరించి, కోవిడ్-19 నిబంధనలను పాటించాలని కోరారు. స్పందన కార్యక్రమానికి నగరపాలక శాఖాధిపతులు హాజరుకావాలన్నారు. అన్ని వార్డు, సచివాలయల్లోనూ సాయంత్రం 3 నుంచి 5 గంటల మధ్య స్పందన కార్యక్రమం జరుగుతుందని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీటితో పాటుగా నగరపాలక సంస్థ కాల్‌సెంటర్ నెంబర్ 08572- 232745, వాట్సప్ నంబర్ 98499 07885 ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు.

హైకోర్టు న్యాయమూర్తికి ఘనస్వాగతం

హైకోర్టు న్యాయమూర్తికి స్వాగతం పలుకుతున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, చిత్తూరు జిల్లా పరిపాలనా న్యాయ మూర్తి మానవేంద్రరాయ్ ఒక రోజు చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం చిత్తూరు పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గహంకు చేరుకున్నారు. ఈసందర్భంగా న్యాయమూర్తికి జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.బీమారావ్, జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్, జడ్పీసిఈఓ. ఎం.ప్రభాకర్‌రెడ్డి న్యాయమూర్తికి పలికారు.

మహిళలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పునాది: మంత్రి ఆర్కేరోజా

ప్రజాశక్తి-నగరి: మహిళలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పునాది అని రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన వైఎస్సార్ ఆసరా 3వ విడత చెక్కుల పంపిణీ భారీ బహిరంగ సభకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నగరి మునిసిపల్, మండల పరిధిలో లబ్దిదారులైన 14,468 మంది మహిళలకు రూ.15.51 కోట్ల చెక్కును ఆమె అందజేశారు. తోబుట్టువులా తమను ఆదుకుంటున్నారంటూ మహిళలు మంత్రితో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కట్‌చేసి మంత్రికి తినిపించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 78.94 లక్షల మంది మహిళలకు ఆసరా 3వ విడత ద్వారా రూ. 6419.89 కోట్లు ప్రభుత్వం అందిస్తోందన్నారు. మహిళలు గత పాలనలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు కనుకే ఎన్నికల సమయంలో మభ్యపెట్టడానికి పసుపుకుంకుమ ఇచ్చిన చంద్రబాబుకు మహిళలు ఉప్పు, కారం పెట్టి సాగనంపారన్నారు. మహిళల సమస్యలను ప్రజా సంకల్పయాత్రలో పరిశీలించిన జగన్‌మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వచ్చాక మహిళాభివద్ధికి నడుం బిగించారన్నారు. ప్రతి పథకం మహిళల పేరిటే అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా మహిళలకు ఇంతటి ప్రాధాన్యం ఇవ్వడం లేదన్నారు. మహిళా ముఖ్యమంత్రులు పాలించే రాష్ట్రాల్లోనే మహిళలకు ఇంతటి ప్రాధాన్యత లేదన్నారు. తాను మంచి వ్యక్తికి ఓటు వేశానని ప్రతి మహిళ నేడు గర్వపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుజన, మెప్మాపీడీ రాధమ్మ, మంత్రి సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఎంపీడీవో చంద్రమౌళి, మునిసిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం, ఎంపీపీ భార్గవి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రారెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకష్ణ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మాహిన్, మునిసిపల్ వైస్ ఛైర్మన్ వెంకటరత్నం, వైస్ ఎంపీపీ కన్నియప్ప, మెప్మా అధికారి సునీత, పీఏసీఎస్ ఛైర్మన్ తిరుమలరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ఎల్వీఎం-3 విజయవంతం

ప్రజాశక్తి- సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఇస్రో పంపిన 36 ఉపగ్రహాలను ఎల్వీఎం-3 రాకెట్ కక్ష్యలోకి చేర్చింది. ఈ రాకెట్ ప్రయోగం విజయవంతమైందని ఇస్రో ప్రకటించింది. ఆదివారం ఉదయం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష పరిశోధనా కేంద్రం (షార్)లో ఎల్వీఎం-3 రాకెట్ ప్రయోగం జరిగింది. షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటలకు షార్ ప్రయోగ వేదిక నుంచి ఎల్వీఎం-3 రాకెట్ నింగిలోకి ప్రయాణం ప్రారంభించింది. వన్‌వెబ్‌కు చెందిన మొత్తం 36 ఉపగ్రహాలతో బయల్దేరింది. దాదాపు 20 నిమిషాల ప్రయాణం తర్వాత భూమి ఉపరితలం నుంచి 450 కి.మి. చేరుకుంది. మోసుకెళ్లిన ఉపగ్రహాలను ఒక్కొక్కటిగా లియో ఆర్బిటల్ వత్తాకార కక్ష్యలోకి రాకెట్ ప్రవేశపెట్టింది. కాగా ఎల్వీఎం-3 ఎం-3 రాకెట్ ఎత్తు 43.5 మీటర్లు. బరువు 643 టన్నులు. 36 ఉపగ్రహాల బరువు 5,805 కిలోలు. రాకెట్ మోసుకెళ్లిన ఉపగ్రహాల బరువు 5.8 టన్నులు. ఇస్రోకు చెందిన న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్, వన్ వెబ్‌ల మధ్య మొత్తం 72 ఉపగ్రహాలను నింగిలోకి చేర్చేందుకు ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా గతేడాది అక్టోబరు 23న మొదటి 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చింది. తాజా ప్రయోగంలో మిగతా 36 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.

రాకెట్ ప్రయోగ కేంద్రంలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి శనివారం ఉదయం 9 గంటల 20 సెకండ్లకు జరిపిన ఎల్విఎం3 -ఎం3 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం ఇస్రో వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ ప్రయోగం ద్వారా యూకేకి చెందిన 36 ఉపగ్రహాలను భూమికి దగ్గరలోని 450 కిలోమీటర్ల ఎత్తు కక్షలో ఉపగ్రహాలను నిలపడం జరిగింది. ప్రయోగం అనంతరం 34 నిమిషాలకు మొదటి 16 ఉపగ్రహాలను కక్షలో వదిలిపెట్టడం జరిగింది. మిగిలిన 20 ఉపగ్రహాలను గంటా 37 నిమిషాలకు నిర్దిష్ట కక్షలోకి పంపడం జరిగింది. 36 ఉపగ్రహాలు కక్షలోకి చేరుకున్న తరువాత ప్రయోగం పూర్తిస్థాయిలో విజయవంతం అయినట్లు ప్రకటించారు. వన్‌వెబ్ ద్వారా కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాల మేరకు ప్రయోగించిన ఈ రాకెట్ ప్రయోగ విజయం ఇస్రో స్థాయిని మరింత ఉన్నత స్థాయికి పెంచింది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ సోమనాథ్ మాట్లాడుతూ ఎల్విఎం3- ఎం3 రాకెట్ ప్రయోగ విజయం ఒక చారిత్రాత్మకమని దీని వల్ల ఇస్రోకు వాణిజ్యపరమైన ప్రయోగాల ప్రయోజనాలకు బలం చేకూరిందన్నారు. ఇస్రోకు ఇది ఒక గర్వకారణమని అన్నారు. ఇదే స్ఫూర్తితో మరో వాణిజ్య ప్రయోగంకు సిద్దమవుతున్నట్లు సింగపూరుకు చెందిన ఉపగ్రహం పిఎస్ఎల్వి రాకెట్ ద్వారా ప్రయోగించనున్నట్లు సోమనాథ్ తెలియజేశారు.

ఘనంగా 'నారాయణ' 12వ వార్షికోత్సవం

నారాయణ విద్యాసంస్థల వార్షికోత్సవ సభలో ఉత్సాహంగా నృత్యం చేస్తున్న చిన్నారులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నారాయణ విద్యాసంస్థల 12వ వార్షికోత్సవం స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డీఈఓ విజయేందర్ రావు, పివైఈఓ చంద్రశేఖర్, ఎంఈఓ సెల్వరాజ్, ట్రాఫిక్ డీఎస్పీ తిప్పేస్వామి, నారాయణ విద్యాసంస్థల ఏజీఎం కిషోర్లు పాల్గొన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వక్తలు పిలుపునిచ్చారు. 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ పోటీల్లోని విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థుల కేరింతల నడుమ సాంస్కతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరత్నం, ఆనంద్‌లతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైభవంగా మహాభారత యజ్ఞం

ప్రజాశక్తి-శ్రీరంగరాజపురం: స్థానిక ద్రౌపతి ధర్మరాజుల ఆలయంలో జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా ఆదివారం ఆఖరి ఘట్టమైన దుర్యోధన వధ కార్యక్రమం భక్తులను రక్తి కట్టించింది. దుర్యోధన వధ, పాండవుల పట్టాభిషేకం కార్యక్రమానికి ఉభయదారులుగా ఎత్తు రాజుల నాయుడు వ్యవహరించారు. దుర్యోధన వధ ఘట్టంలో భాగంగా దుర్యోధనుడి పాత్రలో శేరక్, భీముడి వేషధారణలో అశోక్, ద్రౌపతి వేషధారణగా సాయి పాత్రలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా దుర్యోధనుడు, భీముడు సన్నివేశం ప్రేక్షకులకు మహా ఆనందం నింపింది. కార్యక్రమం అనంతరం ద్రౌపతి దేవి యజ్ఞ సన్నివేశం, పాండవుల మహారాజుల పట్టాభిషేకం ఘట్టంతో మహాభారతం ముగిసింది. కార్యనిర్వాహకులు రాజశేఖర్ నాయుడు, ధర్మకర్త వేణు నాయుడు పాల్గొన్నారు.

ఎస్‌విసిఆర్‌లో న్యాక్ పీర్ టీం సందర్శన

ప్రజాశక్తి-పలమనేరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మార్చి 27, 28 తేదీలలో న్యాక్ పీర్ టీం సందర్శించనుందని కళాశాల ప్రిన్సిపల్ ఎ. వెంకటేశ్వరు ఆదివారం పేర్కొన్నారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ పీర్ టీం లో భాగంగా ఛైర్‌పర్సన్‌గా సునీల్ గుప్త, హిమాచల్ ప్రదేశ్, మెంబర్ కో-ఆర్డినేటర్ డేవిడ్ పీటర్, కేరళ, ఓర్ టీం సభ్యులుగా షేర్ బహదూర్ సింగ్, ఉత్తర్ ప్రదేశ్ వారు కళాశాలను సందర్శించనున్నారన్నారు. 5 సంవత్సరాలకు ఒకసారి యుజిసి-న్యాక్ బందం కళాశాలలను సందర్శించి కళాశాలలోని విద్యార్థుల నైపుణ్యాలను, అధ్యాపకుల బోధనా సామర్థ్యాలను, కళాశాలలోని ల్యాబ్‌లు, ఆస్థాపనా సౌకర్యాలను మదింపు చేసి కళాశాలకు గ్రేడింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఆ విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పలమనేరును న్యాక్ పీర్ టీం మార్చి 27, 28 తేదీలలో సందర్శించి గ్రేడింగ్ ఇవ్వనున్నదని, అందుకుగాను కళాశాలలోని అన్ని విభాగాలు సర్వం సిద్ధమై ఉన్నదని, అలాగే కళాశాలను చక్కగా సుందరీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని వైస్ ప్రిన్సిపల్ విజయశేఖరం కోరారు.

పాతగుంటలో పశువుల పండుగ

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని పాతగుంటలో ఆదివారం పశువుల పండుగ గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని నడివీధిలో నిర్వహించిన పశువుల పండుగ సంబరాలు చుట్టుపక్కల గ్రామా లని ఆకట్టుకున్నాయి. పక్క మండలాల నుండి పశువుల యాజమానులు ఆ గ్రామానికి చేరుకున్నారు. పశువుల కొమ్ములకు పట్టీలు, బెలూన్లు కట్టి సుందరంగా అలంకరించారు. గ్రామ పెద్దలు నిర్ణయించిన అల్లీవైపు పశువులను వదిలిపెట్టారు. అనంతరం యువకులు పశువులకు ఉన్న పట్టీలను చేజిక్కించుకునేందుకు యువకులు పోటీపడ్డారు. వేల సంఖ్యలోని జనాలతో, వందల పశువులతో పాతగుంట జనసంద్రంగా మారింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పశువుల పండగను వైభవంగా గ్రామస్తులు, యువకులు నిర్వహించారు. పట్టీలు చేజిక్కించుకొనే ప్రయత్నంలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు.

సంఘాలతోనే అభివృద్ధి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: సంఘాలతోనే అభివద్ధి అని మాజీ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కరణం సంక్షేమ సంఘం వార్షిక సమావేశం మండల అధ్యక్షులు జగదీశ్వర పిళ్లై ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాలుగా ఏర్పాటు చేసుకుని సంఘ అభివద్ధికి పనులు చేసుకోవాలని, సంఘాల అభివద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. ఇతరులకు సహాయం చేసే గుణాన్ని సంఘాల ద్వారా అలవాటు చేసుకోవాలన్నారు. కరణం సంక్షేమ సంఘ సభ్యులు షణ్ముఖ పిళ్లై, దశరథ పిళ్లై, సిద్ధ లింగ పిల్ల తులసి కుమార్, కరణం సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రవీంద్ర ప్రసాద్, కోశాధికారి భాస్కర్ పిళ్లై, పలువురు కరణం సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని తూగుండ్రం ఉన్నత పాఠశాలలో ఆదివారం 1997-1998 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు 26 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఇక్కడ చదువుకొని వత్తి రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడి ఒకరికి ఒకరు సంబంధాలు లేకుండా ఉండవచ్చునని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారి స్నేహ సంబంధాలు తిరిగి బలపడతాయని అన్నారు. అదేవిధంగా మా దగ్గర చదువుకున్న విద్యార్థులు ఇలా ఉన్నత స్థాయిలో ఉండడం చూస్తుంటే మాకు చాలా ఆనందంగా ఉందని, మేము నేర్పిన విద్యకు పరిపూర్ణత లభించిందని వారన్నారు. తర్వాత విద్యార్థులు వాళ్ల గురువులను సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు భక్తవత్సల రెడ్డి, ఉపాధ్యాయులు మోహన్ పిళ్లై, కష్ణం పిళ్లై, హేమలత, వెంకట నరసింహ, కమరల్లి, మాధవన్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అచ్చెన్నాయుడి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం కేక్ కట్ చేసిన ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి, వెదురుకుప్పం క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పి.మోహన్ మురళి ఆధ్వర్యంలో జరిగింది.

నగరి: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు స్థానిక టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.

మహిళల ఆర్థికాభివృద్ధితోనే రాష్ట్రం ముందంజ

ప్రజాశక్తి-కార్వేటినగరం: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే ఆ రాష్ట్రం అన్ని విధాల ముందంజలో ఉంటుందని లక్ష్మమ్మ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎంపీపీ లత, ఏపీఎం విజయకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడవ విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహిళలను లక్షాధికారులను చేయడమే అన్నారు. దేశంలో ఏ రాష్ట్రముఖ్యమంత్రి చేపట్టని విధంగా పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మూడవ విడత ఆసరా పథకం కింద అక్కచెల్లెమ్మలకు రూ.9కోట్ల 40 లక్షల 33 వేలు అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాల్లో 7 పథకాలను మహిళల పేరిట అందించిన మహా లోకం గర్వంగా చెప్పుకునే విధంగా ఆదుకుంటున్న ముఖ్య మంత్రి జగనన్న మాత్రమేనని గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో అక్కచెల్లెమ్మలు జగనన్నను ఆదరించి మరెన్నో సంక్షేమ పథకాలను అందుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీపీ లత మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సుస్థిరమైన ఆదాయం పొందాలనే ఆశయంతో తోడ్పాటును అందిస్తూ, అక్కచెల్లెమ్మల జీవితాల్లో ఆర్థిక, సామాజిక చైతన్యానికి సీఎం జగనన్న కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం డీఆర్డీఏ పీడీ తులసి మాట్లాడుతూ 2019 సంవత్సరం లో నిల్వ ఉన్న పాత అప్పును తీర్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వందేనని అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో మహిళా సంఘాలకు ఆసరా పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోనే చిత్తూరు జిల్లా రుణాలు చెల్లించడంలో ముందంజలో ఉందని గుర్తు చేశారు. అదే విధంగా సంఘాలతో కర్మాగారాలు ఏర్పాటు చేసుకోవడానికి కోట్లరూపాయలు రుణం ఇచ్చేందుకు బ్యాంకర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక భరోసాతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపు నిచ్చారు. అనంతరం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సూర్యాకాంతమ్మను ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, ఎంపీపీ లతబాలాజీ , పీడీ తులసి కావలమ్మ, పువ్వు గుచ్ఛాన్ని అందించి అభినందించారు. వైఎస్పీ మండల కన్వీనర్ ధనంజయవర్మ, ఎంపీడీవో మోహన మురళి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ధనంజయరెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి హమీద్ భాషా, రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ సుమతి, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు కార్తిక్ రెడ్డి, మణెమ్మ, సీనియర్ నాయకుడు శేఖర్ రాజు, చంద్రశేఖర్‌రాజు,సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, డ్వాక్రా మహిళలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వెలుగు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మహిళల ఆర్థిక పరిపుష్టే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణ స్వామి అన్నారు. ఆదివారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం వెనుక వైఎస్సార్ మూడో విడత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి హాజరయ్యారు.

అధికారులు జవాబుదారీగా పనిచేయాలి

ప్రజాశక్తి-కార్వేటినగరం: మండల అభివద్ధికి అధికారులు జవాబుదారిగా పని చేయాలని ఎంపీపీ లత పిలుపునిచ్చారు. ఆదివారం వెలుగు కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేసినప్పుడే మండలం అన్ని విధాల అభివద్ధి చెందుతుందని అన్నారు. రానున్న వేసవిని దష్టిలో ఉంచుకుని మండల స్థాయిలో ఎక్కడా తాగునీరు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చొరవతో మండలం ఎంతో అభివద్ధి పదంలో దూసుకు పోతుందని అన్నారు. మౌళిక వసతి ఏర్పాట్లలో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం కొల్లాగుంట గ్రామంలో విద్యుత్ తీగలను ఎత్తులో ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులను ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి కోరారు. అలాగే కార్వేటినగరం బీసీ కాలనీలో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయని, వాటిని వెంటనే మరమ్మతు చేయాలని పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ కోరారు. జాండ్ల పేట గ్రామానికి విద్యుత్ ట్రాన్స్‌ఫారం, నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ శేఖర్‌రెడ్డి కోరారు. అలాగే ఈదువారిపల్లి ప్రాథమిక పాఠశాల, గోపిశెట్టిపల్లి హెచ్‌డబ్ల్యూలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బెంచీలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ కరుణశ్రీ కోరారు. అదే విధంగా గోపిశెట్టి పల్లి జగనన్న కాలనీకి విద్యుత్ లైన్లు మంజూరు చేయాలని ఎంపీటీసీ మురగయ్య కోరారు. అనంతరం ఎంఈవో బాబయ్య మాట్లాడుతూ పథకంతో రెండవ విడతలో 36 పాఠశాలలు పనులు జరుగుతున్నాయని, పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో, మండల పశువైద్యాధికారి డాక్టర్ హేమకుమార్, వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్.ఎంపీడీవో మోహన మురళీ, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ లోకనాథరెడ్డి, ఈవోపీఆర్డీ లక్ష్మీవతి, వైస్ ఎంపీపీ మణెమ్మ, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నేలపల్లిలో ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో కొళత్తూరు పంచాయతీ నేలపల్లి గ్రామంలో నిర్వహించిన ఆరోగ్యమేళాకు విశేష స్పందన లభించినట్లు స్థానిక నాయకులు, మాజీ ఎంపిటిసి ప్రసాద్ రెడ్డి, వేణు తెలిపారు. ఆదివారం నేలపల్లి గ్రామంలో పుంగనూరుకు చెందిన వైద్యులు శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంపుకు పంచాయతీ సర్పంచ్ రవికుమార్ హాజరయ్యారు. జాతీయ ఆరోగ్య మిషన్ వారి సెంబ్ కార్ప్ కంపెనీ సోలార్ మేనేజర్ భరత్ కుమార్ సహకారంతో హెల్త్ క్యాంప్ నిర్వహించడం సంతోషమని సర్పంచ్ రవికుమార్ అన్నారు. హెల్త్ క్యాంప్ లో 300 మంది పాల్గొనగా వారు వివిధ అనారోగ్య పరిస్థితుల్లో తెలియజేయడంతో వారికి తగిన వైద్యం అందించి మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామీణ ప్రజలు ఆరోగ్య సూచనలు పాటించాలని, పరిసరాల శుభ్రతతో పాటు, వ్యక్తిగత శుభ్రత ముఖ్యమన్నారు. దీర్ఘకాలం షుగరు, బీపీ మొదలగు వ్యాధులతో బాధపడేవారు, వారానికి ఒకసారి రక్త పరీక్షలు చేసుకోవాలని సూచించారు. సోలార్ ప్రాజెక్ట్ వారు ఇలాంటి ఆరోగ్య మేళాలు నిర్వహించడం గ్రామీణ ప్రజల్లో ఆరోగ్య సంబంధమైన ముందస్తు జాగ్రత్తలను సూచించడం ప్రజల్లో ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించవచ్చని, ఈ ఆరోగ్య సదస్సు నిర్వహిస్తున్న సోలార్ ప్రాజెక్ట్ యాజమాన్యం వారికి కతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మాజీ ఎంపీటీసీ ప్రసాద్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి ఆరోగ్యం క్యాంపులు చాలా ఉపయోగకరమని అందరూ సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నేలపల్లి వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ వరలక్ష్మి, ఏఎన్ఎం గంగాదేవి, ఎంఎల్‌ఎచ్ మంజుల, ఆశ వర్కర్స్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

దళిత యువకుడిని చంపిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-పలమనేరు: కాకినాడ జిల్లా తొండంగి మండలం శంగవక్షం గ్రామానికి చెందిన దళిత యువకున్ని కొట్టి చంపిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ తీవ్రంగా ఖండించింది. అందులో భాగంగా ఆదివారం పలమనేరు పట్టణంలోని జాతీయ మానవ హక్కుల కార్యాలయంలో మోహన్ బాబు అధ్యక్షతన జరిగిన సంఘటనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డివి మునిరత్నం, వేళాయుధం మాట్లాడుతూ జాతర చూడ్డానికి వెళ్లిన దళిత యువకులను శంగ వక్షం గ్రామ అగ్రకుల పెత్తందారులు అతి దారుణంగా కొట్టి రాము అనే యువకుడ్ని బీరు బాటిల్లతో గొంతు కోసి చంపడం దుర్మార్గమన్నారు. వివాదం సద్దుమణిగిన తర్వాత కూడా మానవత్వం మరిచి దళితపేటలోకి చొరబడి దాడికి పాల్పడడం బాధాకరమన్నారు. ఈ విషయంలో పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేసి నిందితులకు కఠిన శిక్ష పడే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్థసారథి, హేమలత, బాలరాజు, హరి, మునెప్ప, మునిరత్నం, తదితరులు పాల్గొన్నారు.

యువతరానిదే కీలకపాత్ర

ప్రజాశక్తి-క్యాంపస్: భారతదేశ ఆర్థిక వ్యవస్థను 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలంటే యువతరానిదే కీలక పాత్ర అని న్యూఢిల్లీలో జాయింట్ డైరెక్టర్ గా పనిచేస్తున్న మంజునాథ్ అన్నారు. శనివారం సాయంత్రం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెన్స్ ఆధ్వర్యంలో వర్సిటీలో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. విద్యార్థులకు.. అకౌంటెంట్ ప్రాక్టిషనర్లకు అనేక సూచనలు, సలహాలను అందించారు. ఆర్థిక వేత్తలు, విద్యార్థులు, ఇతర ప్రొఫెషనల్స్‌తో వినూత్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఐసిఎఐ తిరుపతి చాప్టర్ వైస్ ఛైర్మన్ పార్థసారథిని వక్తలు కొనియాడారు. కార్యక్రమములో ప్రొఫెసర్ శ్రీనివాస రెడ్డి, వంశీ కష్ణ రాయల, రమేష్ దామర్ల, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమం

ప్రజాశక్తి-విజయపురం: ప్రతి కుటుంబానికీ సంక్షేమం చేకూర్చడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కషి చేస్తున్నారని మంత్రి ఆర్కే రోజా పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన విజయపురం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో పొదుపు సంఘాల గ్రూపులకు ఆసరా చెక్కును పంపిణీ చేశారు. మండలంలో ఆసరాలో భాగంగా 676 సంఘాలకు రూ.141 కోట్లు పంపిణీ చేశారు. మూడో విడతలో మొత్తం రూ.420 కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు అందించి ప్రతి కుటుంబానికీ పెద్ద కొడుకులా నిలబడుతున్నారన్నారు. అనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జమున, మండల ప్రెసిడెంట్ గోపీనాథ్, ఎంపీడీవో సతీష్, తహశీల్దార్ వెంకటరాయలు, ఈఓపీఆర్‌డీ బాబు, ఎపిఎం రమాదేవి, ట్రాన్స్‌కో ఏఈ చంద్రబాబు, మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటమ్మ, వైస్ ఎంపీపీ దశరథ రాజు, సర్పంచులు మురళీకష్ణ, జబామేరీ, ప్రసన్న, సీసీలు రజిని, సుబ్రహ్మణ్యం, సుధాకర్ ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, అంగన్వాడీ సూపర్‌వైజర్ మారియమ్మ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని భవన నిర్మాణ కార్మికుల భవనంలో ఆదివారం మధు అధ్యక్షతన భవన నిర్మాణ కార్మికులతో సమావేశం నిర్వహించారు. సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఎన్.శ్రీను, ఎస్. అల్లెయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, భవన నిర్మాణ కార్మికులు సెస్సు రూపంలో పోగు చేసుకున్న సంక్షేమ బోర్డులోని నిధులు దారి మళ్లించిందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదాలు జరిగినప్పుడు, కాన్పులు జరిగినప్పుడు, పిల్లలకు పెళ్లిళ్లు, కార్మికులు మరణించిన వారికి రావాల్సిన సొమ్ము ఇవ్వకుండా సంక్షేమ బోర్డులో నిధులు ఖాళీ చేశారని వాపోయారు. మోడీకి వ్యతిరేకంగా కార్మిక, కర్షక, రైతులు కలిసి ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గౌరవ అధ్యక్షులు జోగి శివకుమార్, సి.పి.ఎం. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.యాదగిరి, పుట్టా శంకరయ్య, రఫీ, పర్వతాల శివయ్యలు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

ప్రజాశక్తి-నగరి: మున్సిపాలిటీ పరిధిలోని చింతలపట్టడ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేసి పట్టుబడిన వాహనాలకు ఈనెల 27 తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్లు సిఐ వర్ధనదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో జీఎస్టీ నంబర్ కలిగి ఉన్నవారు పాల్గొనాలంటే ముందుగా పేరు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

వాలీబాల్ సంఘ జిల్లా అధ్యక్షుడిగా సిరాజ్ బాషా

ప్రజాశక్తి-పుంగనూరు: చిత్తూరు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సిరాజ్ భాషను ఎన్నుకున్నట్లు ఆ సంఘం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది. జిల్లా కార్యవర్గ సమావేశం పుంగనూరులో నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కల్యకుంట సుకుమార్ బాబు, సంయుక్త కార్యదర్శిగా నానబాల గణేష్‌ను ఎన్నుకున్నారు. ఛైర్మన్‌గా మేలుపట్ల కష్ణారెడ్డిని నియమించినట్లు తెలిపారు. వీరి ఎన్నికపై చిత్తూరు జిల్లా వాలీబాల్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

జనసేన బూత్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి-నిండ్ర: మండలంలోని పాతారూరు గ్రామంలో ఆదివారం జనసేన ఆత్మీయ సమావేశం ఆ పార్టీ అధ్యక్షులు బంగి శివలింగం ఆధ్వర్యంలో జరిగింది. కారక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు మధుబాబు పాల్గొన్నారు. మండల ఉపాధ్యక్షులు త్రిశంకర్ రాజు, రాకేష్, ప్రధాన కార్యదర్శి రాధా, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ఉండాలి

ప్రజాశక్తి-బాలాయపల్లి: అధికారులు ప్రజలకు అండగా ఉండాలని ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జయంపు సహకార సంఘం అధ్యక్షుడు వెందోటి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని గుర్తు చేశారు. 27, 28 తేదీల్లో నిడిగల్లు సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

పంట పొలాలపై ఏనుగుల దాడి

ప్రజాశక్తి-సోమల: సదుం మండలం చెరుకు వారి పల్లి పంచాయతీలోని పలువురి రైతుల పంట పొలాలపై ఏనుగులు దాడి చేయడంతో మామిడి, అరటి, చెరుకు, వరి పంటలకు నష్టం వాటిలినట్టు రైతులు తెలిపారు. శనివారం అర్ధరాత్రి ఏనుగుల మంద పంట పొలాలపై దాడి చేసి మామిడి కొమ్మలు విరిచే యడం, వరి పైరు పంటపై నడిచి వెళ్లడం, అరటి చెట్లు ధ్వం సం చేయడం, చెరుకు పంటలో తిరుగాడడం చేయడంతో అదే గ్రామానికి చెందిన జీవీ రమణ, లక్ష్మీదేవి, యోగేంద్ర రెడ్డి అనే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు విఆర్ఒ పురుషోత్తం తెలిపారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఏనుగులు ధ్వంసం చేయడంతో పంట కోసం పెట్టిన పెట్టుబడి పూర్తిగా నష్టపోయామని రైతులు ఆవేదన చెందారు.

అడవి పందుల మృతి

ప్రజాశక్తి-సోమల: పంచాయతీలోని నంజంపేట మార్గంలో అడుసుపల్లి సమీపంలో శనివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని రెండు అడవి పందులు రోడ్డుపై మతి చెందాయి. స్థానికులు అటవీ శాఖ వారికి సమాచారం ఇవ్వడంతో వారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పశువైద్య శాఖ సిబ్బందిచే ఆదివారం పోస్టుమార్టం నిర్వహించి వాటిని సమీపంలోని అటవీ భూమిలో పాతిపెట్టారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఆఫీస్ సబార్డినేట్ సుధాకర్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంట్లో ఉరేసుకొని బాలిక ఆత్మహత్య

ప్రజాశక్తి-సోమల: మండలంలోని కందూరు పంచాయతీ తుడుం వారి పల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలిక ఆదివారం సాయంత్రం ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. గత నెల 23వ తేదీ ఇదే మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన సంఘటనపై తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి సంబంధిత యువకుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కాగా ఆదివారం సాయంత్రం మైనర్ బాలిక ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడంపై తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

గడ్డివాములు దగ్ధం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండల పరిధిలోని బసవరాజు కండ్రిగ సమీపంలో వంటిల్లు వద్ద ఆదివారం మూడు గడ్డివాములు అగ్నికి ఆహుతి అయినట్లు రైతులు జింగయ్య కుమారులు సుబ్రమణ్యం, మణి, మోహన్ తెలిపారు. బాధిత రైతుల కథనం మేరకు వివరాలు.. ఆదివారం మధ్యాహ్నం గుర్తుతెలియని వారు ద్విచక్ర వాహనంలో వచ్చి గడ్డివాములకు నిప్పు పెట్టినట్లు తెలిపారు. సమీపంలోని రైతులు మంటలను గుర్తించి పలమనేరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు వచ్చి మంటలను అదుపు చేసే లోపు గడ్డివాములు పూర్తిగా దగ్ధమైనట్లు బాధిత రైతులు తెలిపారు. ఈ ఎండు కసువుతోనే ఆవులను సంరక్షించుకుంటూ జీవనం సాగిస్తున్నామని, సుమారు రూ.2 లక్షలు నష్టపోయినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం పరిహారం అందించాలని బాధిత రైతులు కోరారు.

కూలడానికి సిద్ధంగా కుళాయిల దిమ్మె

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని గుండిగల్లు పంచాయతీ గంగాపురం గ్రామంలో తాగునీటి కుళాయిలకు నిర్మించిన సిమెంటు దిమ్మె పగిలిపోవడంతో అది మరమ్మతులకు నోచుకోక గత రెండు నెలలుగా తాగునీటికి ఇబ్బందులకు గురైనట్లు స్థానిక మహిళలు అంటున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ గ్రామంలో 80 కుటుంబాలు ఉన్నాయని, 300 మంది విధాత జనాభా ఉన్నామని తన గ్రామంలో సిసి రోడ్లు గాని, డ్రైనేజీ కాలువలు గాని ఇలాంటి అభివద్ధి కార్యక్రమాలు ఇంతవరకు చేపట్టకపోవడం బాధాకరంగా ఉందని అన్నారు. సర్పంచ్ ఇంతవరకు తమ గ్రామంలో పర్యటించిన దాఖలాలు లేవని అధికారులు సైతం ఎవరూ రారని అంటున్నారు. కుళాయిల మరమ్మత్తు కోసం అధికారులకు తెలియజేసినా ఫలితం లేదని, సంబంధిత అధికారులు స్పందించి ఈ తాగునీటి కులాయిల దిమ్మెకు మరమ్మతులు చేసి నీటి వసతులు కల్పించాలని కోరుచున్నారు.

PUBLIC NOTICE

కె. విశ్వనాథ్, తండ్రి కె.హనుమ గౌడు, డోర్‌నెం.1-65, తోట కనుమ గ్రామం మరియు పోస్టు, వి.కోట మండలం, చిత్తూరు జిల్లా. అయిన నేను వి.కోట మండలం, పట్రపల్లి గ్రామ లెక్క దాఖాలో సర్కారు పుంజ సర్వే నెం. 32 నందు 1.86 సెంట్లు మరియు సర్కారు పుంజ సర్వేనెం.34-1బి/1 నందు 0.11 సెంట్లు గల భూమిని నేను తేది:23-1-2015న విక్రయ దస్తావేజు నెం.222/2015 శ్రీమతి వి. మంజుల వగైరాల నుండి విక్రయం పొందినాను. నేను 29-6-2020 వ తేదిన వి. కోట నుండి మా ఊరికి వెళ్తుండగా పై కనిన విక్రయ దస్తావేజు దారి పోయినది. పై తెలిపిన విక్రయ దస్తావేజు ఎవరికైనా దొరికి ఉంటే వి.కోట పోలీస్‌స్టేషన్‌లో కాని పై తెలిపిన చిరునామాకు తెలియజేయవలయును.

ఇట్లు,
కె.విశ్వనాథ్, 9652658848

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE PUTTUR
A.S.NO. 1 /2023,
O.S.NO. 15 / 2016

BETWEEN:
R. Sampoornamma ...Appellant /Defendant No.2
AND
Ekate Pichaiah and others ....Respondents

NOTICE TO THE RESPONDENT NO.3

R3:
R.Babu Naidu,
S/o R.Krishnaiah,
residing at Pathapallem villages and post,
S.R. Puram Mandal,
Chittoor District.

Please take notice that, the appellant filed the appeal against you and others before above Honb'le court and the appeal is posted to 29/03/2023 for your appearance. So, please take notice by way of publication and to be attend on 29/03/2023 at 10.30A.M. before the above Honb'le court either in person or through your advocate, failing which the matter will be decided exparte against you on your absence.

This is the order of this Honb'le court.
Sd/
N. MURUGESHAN REDDY,
ADVOCATE, PUTTUR.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE PUTTUR
I.A.NO. 8 /2023, A.S.NO. 1 /2023,
O.S.NO. 15 / 2016

BETWEEN:
R. Sampoornamma ...Appellant /Defendant No.2
AND
Ekate Pichaiah and others ....Respondents

NOTICE TO THE RESPONDENT NO.3

R3:
R.Babu Naidu,
S/o R.Krishnaiah,
residing at Pathapallem villages and post,
S.R. Puram Mandal,
Chittoor District.

Please take notice that, the appellant filed the appeal along with stay petition in I.A.NO. 8 /2023 in A.S.NO. 1 /2023, against you and others before above Honb'le court and the appeal is posted to 29/03/2023 for your appearance. So, please take notice by way of publication and to be attend on 29/03/2023 at 10.30A.M. before the above Honb'le court either in person or through your advocate, failing which the matter will be decided exparte against you on your absence.

This is the order of this Honb'le court.
Sd/
N. MURUGESHAN REDDY,
ADVOCATE, PUTTUR.